అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 06 ఆగష్టు 2024 పేజీలు : 04

# కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్






కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , హాజరైన అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, ఇతర జిల్లాల కలెక్టర్లు

**అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త**

అమరావతి రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో సోమవారం కలెక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, సిసిఎల్‌ఏ జి.జయలక్ష్మి, పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల అభివృద్ధిపైన అనంతపురం జిల్లా అభివృద్ధిపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి మంత్రులకు తెలియచేశారు.

# సమావేశానికి రావడం పోవడం కాదు..సమస్యలు పరిష్కరించాలి

- మెడలో ఏ కండువా ఉందని కాదు.. అభివృద్ధే ముఖ్యం
- ఒక్కసారి సమావేశంలో చెప్పింది.. మరోసమావేశంలో పని పూర్తి చేయాలి
- 175 నియోజకవర్గాల్లో మడకశిర అభివృద్ధిలో ముందుండాలి - సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రాజు




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

**అగళి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

సర్వ సభ్య సమావేశానికి అధికారులు రావడం.. పోవడం.. ముఖ్యం కాదని సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే రాజు సూచించారు. అగళి సర్వ సభ్య సమావేశానికి సోమవారం ఎమ్మెల్యే రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయ అధికారి దాదాపు 1500 రైతులకు ఈకెవైసి చేయలేదని చెప్పడంతో అందుకు ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి రాయితీ ప్రతి రైతుకు అందాలని సచివాలయ ఉద్యోగులు, రైతులకు దీనిపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే తెలిపారు. 24 గంటల ఆసుపత్రి అవసరమని సర్పంచు ముద్దరాజు సభలో కోరగా 24 గంటలూ పని చేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ బిల్లులను చెల్లించాలని హౌసింగ్ ఏఈ అరుణ్‌కుమార్‌కు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణానికి 3 సెంట్ల స్థలం, 4 లక్షలు అంచనా వ్యయం ఇస్తామన్నారు. దాదాపు నియోజకవర్గానికి 10వేల ఇళ్లను మంజూరు చేయిస్తామన్నారు. జలజీవన్ మిషన్ కింద దాదాపు ఆరు కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్ తెలపగా మంచినీటిపై సదరు పనులపై అవగాహన కల్పించాలని తెలిపారు. నాలుగు రోజుల్లో అగళి ఓవర్ హెడ్ ట్యాంక్‌పరిస్థితిని సమీక్షించి ఫైనల్ చేయాలన్నారు. దాదాపు 60 కోట్లతో నియోజకవర్గంలో శాశ్వితంగా తాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 175 నియోజకవర్గాల్లో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమంలో ముందుండాలన్నారు. అందుకు అధికారులు శ్రమించాలని తెలిపారు. మండల సర్వ సభ్య సమావేశం సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిఇసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, సర్పంచు లక్ష్మమ్మ, ఎంపిడిఓ రాజేంద్ర, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, విమలారాజద్య, సర్పంచు నరసింహమూర్తి, ఎంపిటిసిలు, సర్పంచులు హాజరయ్యారు. డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, డాక్టర్ శివానంద, ఏపిఓ శివన్న, వ్యవసాయ అధికారి శేఖర్‌నాయక్, అన్ని శాఖల అధికారులు పంచాయితీ కార్యదర్శిలు విఆర్‌ఓలు హాజరయ్యారు. సిఐలు రాజ్‌కుమార్, ఎస్ఐ వీరేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అప్రమత్తమైన పోలీసులు రాత్రి వేళ గస్తీలు పెంపు

- జిల్లాలోని ఏటిఎం సెంటర్లు, బ్యాంకుల వద్ద పట్టి భద్రత
- ఇటీవల జరిగిన ఏటిఎం గొంగతనాల కేసుల ఛేదింపునకై రంగంలోకి ప్రత్యేక పోలీసు బృందాలు
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఎస్సైలు, సిఐలే కాకుండా రాత్రివేళ భద్రత పర్యవేక్షిస్తున్న డిఎస్పీలు






ఏటిఎంను పరిశీలిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలో రెండు మూడు రోజుల కిందట జరిగిన గార్లదిన్నె, అనంతపురం ఏటిఎం కేంద్రాల దొంగతనాల ఘటనల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు.

జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఈ ఘటనలను సీరియస్‌గా తీసుకున్నారు. ఒకవైపు జరిగిన చోరీలను ఛేదింపు కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపుతూనే మరోవైపు ఈతరహా చోరీలు జరుగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఎన్ని ఏటిఎం సెంటర్లు ఉన్నాయి, వాటి భద్రతపై సమీక్ష చేశారు. ఏటిఎంల వద్ద సెక్యూరిటీ గార్డులు, సిసి కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు సంబంధిత పోలీసుల పర్యవేక్షణ తథ్యంగా భావించి ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఎస్సైలు, సిఐలే కాకుండా డిఎస్పీలు సైతం రంగంలోకి దిగి అర్థరాత్రి వేళ తనిఖీ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రాత్రివేళ గస్తీలు పెంచారు. ఏటిఎం సెంటర్లు, బ్యాంకుల వద్ద భద్రతను పటిష్టం చేశారు. ఆయా పోలీసు అధికారులు, సిబ్బంది తమ పరిధుల్లో ఉన్న ఏటిఎం కేంద్రాలు, బ్యాంకులను సందర్శించి కాపాలాగా ఉన్న సెక్యూరిటీ గార్డులు, బందోబస్తులో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉన్నా లేదో సరి చూసుకుంటున్నారు. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళ వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతీ వాహనాన్ని చెక్ చేసి ఎక్కడి నుంచి వస్తోంది. ఎక్కడికి వెళ్తోంది, ఏమి రవాణా/సరఫరా చేస్తున్నారో ఆరా తీస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లా మీదుగా వచ్చి వెళ్లే వాహనాలను మరింత లోతుగా చెక్ చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం..!




మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకమని ఎమ్మె ల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొ న్నా రు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాల తో నివాళులు అర్పించి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమ ఊరుతల ధర్మా సనం 6:1 నిష్పత్తితో ఈ తీర్పును వెలువరి ంచిందన్నారు. విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లకోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని పేర్కొన్న చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వ ంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు వల్ల ఎస్సీల్లో వెనుకబడిన కులాలకు లబ్ది చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై తామే చేశామని ప్రచారంచేయడం మాని ఉద్యోగాల భర్తీలో చట్టం అమలు చేస్తే బాగుంటు ందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరా ట సమితి అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతానికి కృషి చేసిన మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు త ెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు జిల్లా నాయకుడు గంగాధర్ నరసింహులు, పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మినారా యణ,జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కౌన్సిలర్ నరసింహరాజు, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, ఉమాశంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డిజిపి మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం జిల్లా ఎస్పీ

**అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావుని సోమవారం మంగళగిరి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో అనంతపురం జిల్లాఎస్పీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



డిజిపికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

# అనంతపురం అర్బన్ తహశీల్దార్‌గా హరికుమార్ బాధ్యతలు



**అనంతపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం అర్బన్ తహశీల్దార్‌గా హరికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ల బదిలీలు జరిగిన విషయం విదితమే. ఎలక్షన్ సమయంలో ఇతర జిల్లా నుంచి వచ్చిన తహశీల్దార్లు వారి సొంత మండలాలకు రిలీవ్ అయ్యారు. అనంతరం కొత్తగా ఆయా మండలాలకు నూతన తహశీల్దార్లను ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా అనంతపురం అర్బన్ తహశీల్దార్‌గా హరికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయా సర్టిఫికేట్లను సకాలంలో మంజూరు చేస్తామని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలు కూడా ఏవైన సమస్యలు ఉంటే తమను నేరుగా కలవాలని కోరారు. కార్యాలయ సిబ్బంది తహశీల్దార్‌కు పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బిటిపి పూర్తి చేసి నీళ్లు తీసుకువస్తా..

- పుట్టిన రోజు సందర్భంగా మాటిచ్చిన ఎమ్మెల్యే అమిలినేని




మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం శాసన సభ్యు లు అమిలినేని సురేంద్రబాబు 58వ జన్మదినం సందర్భభ ంగా నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తెలుగుదేశం పా ర్టీ నాయకులు, కార్యకర్త లు, అభిమానులతో కళ్యాణ దుర్గం తెలుగుదేశ పార్టీ కార్యాలయం ప్రజావేదిక వద్ద ఎమ్మెల్యేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. ఈ సందర్భంగా భారీ కేక్‌కట్ చేయడం జరిగింది. అక్కడే ఏర్పాటు చేసిన మరొక కేక్ మ ఈద ఎస్సా ర్సీ కన్‌స్ట్రక్షన్ వారు రాష్ట్రంలో చేస్తున్న ప్రాజెక్టులతో, అసెంబ్లీ, అందులో ఎమ్మా ల్యే ప్రమాణ స్వీకారం చేసినట్లు, కళ్యానదుర్గం జివనాడి బిటిపి కాలువ నమూనాలతో కూడిన కేకును ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కళ్యాణదుర్గం ప్రాంత జీవనాడి అయిన బిటిపి కాలువ పూర్తి చేసి రెండు న్నరేళ్లలో నీళ్లు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తే ఇక్కడి రైతులు బంగారం పంపిస్తారాని తప్పకుండా ఇచ్చి తీరుతామన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 113 పిటీషన్లు

- నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి పిటీషన్లను స్వీకరించిన అదనపు ఎస్పీలు





సమస్యలను వింటున్న పోలీసు అధికారులు

**అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి 113 ఫిర్యాదులు వచ్చా యి. జిల్లా ఎస్పీ కెవి. మురళీకృష్ణ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ లు ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, అనంతపురం డిఎస్పీ టివివి ప్రతాప్‌లు ప్రజల నుంచి పిటీషన్లు స్వీకరించారు. ప్రజ ల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూ పాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫ రెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. అదనపు ఎస్పీలు, డిఎస్పీ పిటీష నర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడి కక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యా దులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యా దులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐ ఇందిర పాల్గొన్నారు.

# చంద్రబాబు మార్క్ పాలన ఏంటో చూపిస్తున్నారు

- పేద ప్రజల కోసం మరో వినూత్న కార్యక్రమాన్ని తీసుకొచ్చారు - కొత్త కార్యక్రమంపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన

**అనంతపురం అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

చంద్రబాబు మార్ క్ పాలన అంటే ఇప్పుడు చూపిస్తున్నారని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కలెక్టర్ల సదస్సు నేపథ ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి నెలా ఒకటో తేదిన పేదల సేవలో అనే కార్యక్రమం అద్భుతంగా ఉందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలాంటి ఆలోచన చేయలేదన్నారు. పేదరిక నిర్మూలనకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికార ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. పూర్ టూ రిచ్ అని ఎన్నికల హామీల్లో ఇచ్చారని, అందుకే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన పేదల సేవలో కార్యక్రమంలో అధికారులు పాల్గొని ప్రజలతో మమేకం కావడం వలన వారి సమస్యలు ఏమిటో తెలుస్తాయన్నారు. అసలు మిగిలిన వారి కంటే వారు ఎందుకు పేదరికంలో ఉన్నారు.. దానికి ఏం చేయాలన్న దానిపై ఒక అంచనాకు రావచ్చన్నారు. ఈ కార్యక్రమం కచ్చితంగా పేదల జీవితాల్లో మార్పు తెచ్చే విధంగా ఉంటుందన్నారు. మ రోవైపు కలెక్టర్ల సదస్సులో సూపర్-6 హామీలకు క ట్టుబడి ఉన్నామని మరోసారి చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. ఇప్పటికే ఐదు హామీలను నెరవేర్చామని, వంద రోజుల్లో కూటమి మార్క్ ప్రభుత్వాన్ని చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# ఫోక్సో కేసులో ఒకరికి 5 సంవత్సరాల జైలు శిక్ష

- బాధితురాలికి రూ.5లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వానిక ఆదేశాలు జారీ
- ఈ మేరకు అనంతపురం ఫోక్సో కేసుల కోర్టు తీర్పు వెలువరింపు

**అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త ప్రతినిధి**

పెద్దవడుగూరు మండల కేంద్రంలోని ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో మైనర్‌పై అదే మండలం గుత్తి, అనంతపురంగ్రామానికి చెందిన తపిల రామాంజినేయులు తనను ప్రేమించాలని, తన కోర్కె తీర్చాలని ఆ అమ్మాయిపై బలాత్కారం చేయబోయాడు. అంతేకాకుండా.. బ్లేడుతోను, కత్తిపీటతో ఆమె గొంతుకోశాడు. ఆ బాధ భరించలేక సదరు అమ్మాయి గట్టిగా అరచిందనే విషయాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఈ మేరకు అప్పటి పెద్దవడుగూరు ఏఎస్సై నారాయణ నాయక్ కేసు నమోదు చేశారు. అప్పటి పామిడి రూరల్ సిఐ రవిశంకర్‌రెడ్డి దర్యాప్తు చేపట్టి నివేదికను (చార్జ్ షీట్) కోర్టుకు సమర్పించారు. అనంతపురం స్పెషల్ సెషన్స్ జడ్జి ఫర్ ఫోక్సో ట్రయిల్‌కేసుల కోర్టు జడ్పి రాజ్యలక్ష్మి నిందితుడైన తపిల రామాంజినేయులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. అంతేకాకుండా బాధితురాలికి రూ.5లక్షలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో స్పెషల్ పిపి కె.విద్యావతి ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. అప్పటి దర్యాప్తు అధికారి రవిశంకర్‌రెడ్డి, కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఏఎస్సై శ్రీనివాసులు, హెడ్‌క ఆనిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, నరేంద్రలు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి, నింధితులకు శిక్షపడేందుకు తమవంతు కృషిచేశారు. వీరందరిని జిల్లా ఎస్పీ కె.వి.మురళీ అభినందించారు.

## డి.హీరేహాళ్ తహాసీల్దార్‌గా అనిల్‌కుమార్

డి.హీరేహాళ్, ఆగస్టు 05 ప్రభాతవార్త:



బాధ్యతలు చేపట్టిన తహాసీల్దార్ అనిల్‌కుమార్

మండల కేంద్రంలో ఉన్న తహాసీల్దార్ కార్యాలయంలో నూతన తహాసీల్దార్‌గా అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇక్కడ పనిచేస్తున్న తహాసీల్దార్ బదలీ కావడంతో ఆ స్థానంగా నూతన తహాసీల్దార్‌గా అనిల్‌కుమార్‌ను నియమించగా ఆయన బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తహాసీల్దార్ అనిల్‌కుమార్‌కు రెవెన్యూ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తహాసీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో పూర్తిచేసేందుకు తన వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు

శెట్టూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త



నోట్ పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా నిర్వహించారు. తమ అధినేత ఆదేశాల మేరకు తమ ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు, ఉపయోగపడే నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష పాడ్ పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని తమ పార్టీ నాయకుల ఒక ఉద్దేశ్యం అన్నారు.లీ కార్యక్రమంలో మాజీ సర్పంచు మరిస్వామి, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఖాదర్‌వలి యువ నాయకుడు సోమనాథ్, జనసేన నాయకులు శాంతప్ప, గంగాధర, రుద్ర రామాంజినేయులు, వార్డు మెంబర్, మక్బుల్, బాబా కలందర్, అక్బర్ పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఏ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

బ్రహ్మసముద్రం, ఆగస్టు 5 ప్రభాతవార్త



పుస్తకాలు పంపిణీ చేస్తున్న కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు

మండల పరిధిలోని పాల వెంకటాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళ్యాణదుర్గం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం బ్రహ్మసముద్రం మండల తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, వితరణ చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములను పూలమాల వేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు, మాజీ ఎంపిపి భర్త వన్నూరు స్వామి మల్లికార్జున, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్.సుమతి

బ్రహ్మసముద్రం, ఆగస్టు 5 ప్రభాతవార్త



నూతన తహాశీల్దారుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు

మండల కేంద్రంలో తహాశీల్దార్ కార్యాలయంలో నూతన తహాశీల్దార్ ఆర్ సుమతి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. తహాశీల్దార్ కార్యాలయం సిబ్బంది సుమతిని సాదరంగా ఆహ్వానించి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన తహాశీల్దార్ సుమతి మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి మండల ప్రజలకు రైతులకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి, ఆర్.ఐ.నాగిరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

కంబదూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

తిమ్మాపురం జిల్లా పరిషత్ జయం ఆదెప్ప సేవామందిర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9, 10 తరగతి విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినందుకు సేవా మందిరం పూర్వ విద్యార్థులు సేవా సంఘం వారు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా సోమవారం తిమ్మాపురం జయం ఆదెప్ప ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు సమావేశం ఏర్పాటు చేశారు. సభాధ్యక్షులు కెవెల్ వెంకటేషులు, ఉపాధ్యక్షులు హనుమంతప్ప, కార్యదర్శి సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు గంగప్ప, పెద్దన్న, రాజగోపాల్, మరియప్ప, మారుతి ప్రసాద్, సువర్ణమ్మ, సి.వన్నూరప్ప, విరుపాక్షి, ప్రధానోపాధ్యాయుడు, మల్లికార్జునలు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారన్నారు. 2019 సంవత్సరం నుంచి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం గురువులకు సన్మానాలు చేస్తున్నారు. ప్రతిభా పురస్కారాల కోసం ఇప్పటి వరకు దాదాపు నాలుగు లక్షల దాకా ఖర్చు చేశారని తెలిపారు. 2023, 24 సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన గౌతమి, అనిత, కిరణ్‌కుమార్ అనే విద్యార్థులకు, రిటైర్డ్ టీచర్ పెద్దన్న, ఎలక్ట్రికల్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బుడెన్ సాబ్, ప్రొద్దుటూరు పాలిటెక్నికల్ లెక్చరర్ మంజునాథ్‌లు ఒక్కొక్కరు 10వేల రూపాయలు చొప్పున విద్యార్థులకు అందజేశారు. అలేఖ్య, ప్రభంజన్, కార్తిక్, ప్రభాస్‌లు ఉత్తమ మార్కులు తెచ్చినందుకు, రిటైర్డ్ ప్రొఫెసర్ గంగన్నచౌదరి, రూ.10వేలు సోషల్ వెల్ఫేర్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ, స్టాటికల్ డిఎం హెచ్ఓ మారుతి ప్రసాద్, రిటైర్డ్ హెచ్ఓఓ హొన్నూరప్పలు ఒక్కొక్కరు రూ.5వేల చొప్పున విద్యార్థులకు అందజేశారు. అనంతరం పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు శాలవాళ్లతో పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## షాట్‌పుట్ పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన కురుబ ఆశ్రిత...

రాయదుర్గం, ఆగస్టు 05 ప్రభాతవార్త:



ప్రథమ బహుమతి సాధించిన కురుబ ఆశ్రిత

విద్యా మందిర్ జిల్లాస్థాయిలో హిందూపురం పట్టణంలోని ఆవాస విద్యాలయంలో నిర్వహించిన పోటీల్లో షాట్‌పుట్‌లో 25పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా అందులో పట్టణానికి చెందిన శ్రీ సరస్వతి విద్యా మందిరం పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి కురుబ ఆశ్రిత ప్రథమ బహుమతి సాధించింది. దీంతో జిల్లా విద్యా మందిర్ అధికారుల ద్వారా ఆ చిన్నారికి మెమొంటోను అందించారు. విద్యార్థిని బహుమతి సాధించినందుకు పాఠశాల అధ్యక్షులు పొరాళ్ల ధనార్జున ఆ విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు రాజేశ్వరి, ఎంకే.మహాదేవి, కే.చంద్రకళ, పాఠశాల కమిటి కార్యదర్శి తుకారం,కోశాధికారి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కేటిఎస్‌లో ఆహార పదార్థాల ఉత్సవం...

రాయదుర్గం రూరల్, ఆగస్టు 05 ప్రభాతవార్త:



ఆహార పదార్థాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సూక్ష్మ జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఇండోర్‌స్టేడియంలో పెద్ద ఎత్తున మైక్రో బయాలజీ విద్యార్థిని, విద్యార్థులు ఆహార పదార్థాల ఉత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు దాదాపు 100రకాల ఆహార పాదార్థాలను తయారు చేసి కళాశాల ప్రిన్సిపాల్, బోధన భోదనేతర సిబ్బందికి మరియు విద్యార్థినీ, విద్యార్థులకు విబిన్న రుచులు చూయించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామ మూర్తి వారు తయారు చేసిన వంటకాల నైపుణ్యాన్ని అభినందిస్తూ విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు ఇలాంటి ఆహార పదార్థాల తయారీ విషయంలో అధ్యాపకులు ప్రోత్సహించాలని, విద్యార్థిని విద్యార్థులు జీవితంలో రకరకాల వంటలు చేసే నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని, జీవితంలో రాణించడానికి ఇది కూడా తోడ్పడే అంశమని తెలియజేశారు. ఆహార పదార్థాల ఉత్సవంలో పాల్గొన్న కళాశాల సిబ్బంది ఆ రుచులను చవి చూస్తూ విద్యార్థిని విద్యార్థులను ఎంతగానో అభినందించారు. దీన్ని చూసి మిగతా గ్రూపుల విద్యార్థిని విద్యార్థులు తాము కూడా ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, మైక్రో బయాలజీ అధ్యాపకులు కిరణ్, గోవర్ధన్ తదితర అధ్యాపక బృందం ఎన్సిసి కోఆర్డినేటర్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కణేకల్లు తహాసీల్దార్‌గా ఫణికుమార్ బాధ్యతలు స్వీకరణ...

కణేకల్లు, ఆగస్టు 05 ప్రభాతవార్త:



తహాసీల్దార్‌ను సన్మానిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

కణేకల్లు నూతన తహాసీల్దార్‌గా ఫణి కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తహాసీల్దార్‌ని కలిసి పలు నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నూతన తహాసీల్దార్ ఫణికుమార్ శెట్టూరు మండలం మరియు కళ్యాణదుర్గంలో పనిచేశారు. ఎన్నికల సమయంలో పాణ్యంలో విధులు నిర్వహించి సోమవారం కణేకల్లు తహాసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తహాసీల్దార్ మాట్లాడుతూ ముఖ్యంగా రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

## తహాశీల్దార్‌గా ఓబులేసు బాధ్యతల స్వీకరణ

గుత్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త



నూతనంగా బాధ్యతలు చేపట్టిన దృశ్యం

గుత్తి మండల తహాశీల్దార్‌గా ఓబులేసు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల అనంతరం ఆయన బెలుగుప్ప నుండి గుత్తికి బదిలీ అయ్యారు. గతంలో స్థానికంగా విధులు నిర్వహిస్తున్న మహబూబ్‌బాషను ఉరవకొండకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు.

## నిత్యావసరవస్తువులు సక్రమంగా పంపిణీ చేయాలి



లబ్దిదారులకు రేషన్ అందిస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్‌కార్డు వినియోగదారులకు సక్రమంగా నిత్యావసరవస్తువులు అందచేయాలని టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ సూచించారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా కేటాయించిన రేషన్‌దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులకు తూకాల్లో వ్యత్యాసం లేకుండా నిత్యావసరసరుకులు అందించాలన్నారు. గతం ప్రభుత్వంలో మాదిరి రేషన్‌కార్డుదారులకు త్వరలో 6 రకాల వస్తువులు అందచేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ పల్లవి, సర్పంచు గురుమస్తాన్, టిడిపి నాయకులు రవితేజ నారాయణస్వామి, ఇషాక్, సూరి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

గుత్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండలంలోని తురకపల్లి గ్రామంలో రాము (45) అనే దివ్యాంగుడు ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. రాముకు చిల్లర అంగడి వుంది. ఇతను కాళ్ల ఆపరేషన్ చేయించుకున్నప్పటి నుండి కాళ్లు సచ్చుగా వున్నాయని నా పని నేను చేసుకోలేకపోతున్నానని నేను ఎవరి మీదైనా ఆధారపడాల్సి వస్తుందని కావునా నేను చనిపోతున్నానని సూసైడ్ లెటర్ వ్రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

## రూ.20 కోట్లతో కొత్తగా 4 సబ్‌స్టేషన్లు

హిందూపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త

హిందూపురం పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో 20 కోట్ల రూపాయలతో కొత్తగా 4 సబ్‌స్టేషన్లను ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, విద్యుత్ ఎడి నాగన్న, రెవెన్యూ సర్వేయర్ శ్రీనివాసరాలు, తదితరులు సోమవారం స్థల పరిశీలన చేసి ఎంపిక చేశారు. ముద్దిరెడ్డిపల్లిలో ఆశ్రమం వెనుక వైపున స్థలాన్ని గుర్తించారు. అదేవిధంగా మోతుకుపల్లి సమీపంలో మున్సిపాలిటీకి చెందిన డంపింగ్‌యార్డులో, కిరికెర సమీపంలో కేంద్ర పట్టు పరిశోధన కేంద్రం ప్రాంతం నందు, గోళ్లాపురంలో నిర్మించాలని నిర్ణయించారు. సంబంధించి త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంచాల మారుతి, ఏసి నాగరాజు, పల్లా లక్ష్మీకుమార్, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు రూ.10,116 విరాళం

హిందూపురం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త



విరాళం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం వారధి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సోమవారం పట్టణంలోని టీచర్స్ కాలనీలో వున్న గోశాలకు గోవుల పశుగ్రాసం కోసం 10,116 రూపాయలను విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాము, వినయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పెట్టుబడి రాయితీ సాయం అందించండి





ఆర్ఐకి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

రైతులకు పంట పెట్టుబడి రాయితీ సాయం కింద 20 వేల రూపాయలను అందించాలని సిపిఐ నాయకులు సోమవారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అమర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో వర్షాలు లేక చెరువులన్నీ అడుగంటిపోయి నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, హంద్రీనీవా పథకం ద్వారా చెరువులకు నీరు అందించి రైతులకు పెట్టుబడి సాయం కింద ఆర్థిక సాయం అందచేయాలని వారు డిమాండ్ చేశారు.

## చట్టపరమైన సమస్యలు పరిష్కరించి న్యాయం చేయండి

పుట్టపర్తి,ఆగస్టు 04, ప్రభాతవార్త



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు

మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంతో నమ్మకంతో ప్రజలు అందించే అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్టపరమైన సమస్యలను సత్వరం పరిష్కరించి న్యాయం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు పేర్కొన్నారు. సోమవారం శ్రీసత్యసాయిజిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్‌పి వి.రత్న ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలకు 40 అర్జీలను స్వీకరించారు. ముఖ్యంగా బాధితుల ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వృద్ధులు, వికలాంగులు, ఎస్‌సి, ఎస్‌టి, మహిళల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎఎస్‌పి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిసిఆర్‌బి సిఐ సతీష్, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు రక్త పరీక్షలు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త



మొక్కలను నాటుతున్న దృశ్యం

ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దాదాపు 500 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్, 200 మంది విద్యార్థులకు పిహెచ్ వ్యాల్యూ చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హాజరయ్యారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి,జాతీయ సేవా పథకం పిఓ డాక్టర్ శ్రీదర్, రవిశంకర్, జువాలజీ అధ్యాపకులు చాముండేశ్వరి దేవి, పరమేష్, సుధాకర్, విద్యార్థినిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న అబాగ్యులకు అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తు సేవలు అమోఘం

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త



బాధితులకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో విద్య, వైద్యం అందక ఇబ్బంది పడుతున్న ఎంతో మంది అభాగ్యులకు అండగా నిలబడడం చాలా సంతోషకరమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ బద్దేనాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలో 5 మండలాలకు చెందిన పలవురికి విద్య, వైద్యం కోసం దాదాపు రూ.3లక్షల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇన్ఫినిటీ చారిటబుల్ మరింతగా అభివృద్ధి చెందాలని, వారికి నా సహకారం కూడా అందిస్తానని అన్నారు. అలాగే బద్దేనాయఖ మాట్లాడుతూ.. ఎంతో మంది రాజకీయ నాయకులను చూశామని కానీ మాట ఇచ్చారంటే కచ్చితగా నెరవేరుస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ



లేపాక్షి ఆలయ చైర్మన్‌ను సన్మానిస్తున్న జర్నలిస్టులు

లేపాక్షి, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి వీరభద్రస్వామి ఆలయం ప్రాంగణంలో సోమవారం ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రామానందన్ మండల జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హిందూపురం ప్రెస్‌క్లబ్ శాశ్వత గౌరవాధ్యక్షులు లేపాక్షి రాంప్రసాద్‌కు ఘనంగా సత్కరించారు. అనంతరం జర్నలిస్టులకు ప్రమాద ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరణం రామానందన్ మాట్లాడుతూ నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధులు జర్నలిస్టులేనన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఇక ప్రతి ఏటా హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను రెన్యువల్ చేసే బాధ్యత కూడా తనదేనని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు రామాంజినేయులు, మండల జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌నగర్‌కాలనీలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

లేపాక్షి, ఆగస్టు 5 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడిటీచర్లు

మండలంలోని రాజీవ్‌నగర్‌కాలనీలో సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సిడిపిఒ రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలు ప్రీ పాఠశాల కేంద్రాలుగా తయారు చేయడం జరిగిందన్నారు. ఎల్‌కెజి , యుకెజిలో చెప్పే పాఠ్యాంశాలు అంగన్‌వాడి కేంద్రాల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థులను నేరుగా ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతిలో చేర్పించడం జరుగుతుందన్నారు. తల్లిపాలతో పలుప్రయోజనాలు వున్నాయన్నారు. తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నాగేంద్ర, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మంజుల, శ్రీలక్ష్మీ, అంగన్‌వాడి కార్యకర్తలు గీత, గంగలక్ష్మి, మమత, నాగరత్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంట విత్తనాలు ఉచితంగా అందించాలి

లేపాక్షి, ఆగస్టు 5 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సత్యసాయి జిల్లాలో రైతులకు ప్రత్యామ్నాయ పంట విత్తనాలు ఉచితంగా అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి పేర్కొన్నారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపు మేరకు లేపాక్షిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు శివప్ప మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో రైతులకు ఇస్తామన్న 20 వేల రూపాయల పంట పెట్టుబడిని ప్రభుత్వం అందచేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ తరహాలో రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 90 శాతం సబ్సిడీతో బిందు,తుంపర సేద్యంపరికరాలను రైతులకు అందచేయాలన్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా చెరువుకు నీరు అందించాలన్నారు. 60 ఏళ్లు పైబడిన రైతులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి పంట రుణం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, గౌతమ్‌కుమార్, నరసింహారెడ్డి, మారయ్య, నరసింహమూర్తి, రవి, గోపన్న, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మంజునాథ స్వామి ఆరాధనోత్సవాలు

బెలుగుప్ప, ఆగస్టు 5 ప్రభాతవార్త



రథోత్సవ దృశ్యం



మంజునాథస్వామి మూల విరాట్

మండల కేంద్రంలో శ్రీ మంజునాథస్వామి ఆలయంలో శ్రావణ సోమవారం రోజున శ్రీ మంజునాథ ఆరాధనోత్సవం ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అందులో భాగంగా అర్చకులు సుప్రభాతం, మహాగణపతి పూజ, మంజునాథ స్వామి మూల విరాట్‌కు పంచామృతాభిషేకాలు, ఫలాభిషేకాలు, రసాభిషేకాలు నిర్వహించారు. 11.45 గంటలకు మంగళహారతి అనంతరం వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందించారు. అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వామివారి చిత్రపటాన్ని మేళ తాళాలతో స్వామివారి రథోత్సవ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాత్రి భజన ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు తెలిపారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపినీ చేసిన ధర్మతేజ

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త



మండలంలోని దురదకుంట గ్రామస్తులు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు 58వ జన్మదినం పురస్కరించుకుని గ్రామస్తులు చందాలు వేసుకుని గ్రామంలోని పాఠవాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలను ఎమ్మెల్యే మేనల్లుడు దేవినేని ధర్మతేజ చేతుల మీదుగా పంపిణీ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న దృశ్యం

03ATP05_03ATP05.qxd 05-08-2024 PM 10:55 Page 1



## తల్లిపాల వారోత్సవాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
### - ఐసిడిఎస్ పిడి శ్రీదేవి

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని ఐసిడిఎస్ పిడి శ్రీదేవి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలల్లో భాగంగా సోమవారం ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ పిడి శ్రీదేవి జాతీయ అవార్డు గ్రహీత బిసాతి భరత్ రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్‌కుమార్, కె.జయమారుతి, డిసిపిఒ మంజునాథ, ఎన్ఎస్ఎస్ రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత జి.నందిత పాల్గొని పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ పిడి శ్రీదేవి మాట్లాడు తూ తల్లిపాల వారోత్సవాలపై ప్రత ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని ముఖ్యంగా పిల్లలకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యదాయకమని పేర్కొ న్నారు. ప్రతి సంవత్సరం జూన్ 1వతేదీ నుండి 8వతేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారో త్సవాలు జరిపి ప్రతి ఒక్కరికి తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలను అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు రాజా, వై.పవన్‌దోని, తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ ఉద్యమానికి అంకురార్పణ నుంచి నేటి వరకు మందకృష్ణ తోనే ఉన్న ఓ.పెద్దన్న
### - వికలుడైనా సకలాంగులతో ధీటుగా పోరాడిన యువకుడు

కూడేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

అది 1994వ సంవత్సరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినం. ఉద్యమం ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది మాదిగ యువకులు ప్రాణాలు సైతం అర్పిస్తే.. ఆ యువకుడు మాత్రం వికలాంగుడైనప్పటికీ, మాదిగ దండోరా ఉద్యమానికి ఊపిరి పోస్తూ, ఆందోళనల కోసం సైతం సకలాంగులతోపాటుగా హైదరాబాదు విజయవాడ లాంటి నగరాలకు వెళ్లి, వర్గీకరణ పోరాటానికి నాంది పలు కుతూ.. తనదైన శైలిలో మండల వికలాంగుల సమైక్యకు నాయకుడుగా త యారై, జిల్లా వికలాంగుల సంఘాలకు నాయకత్వం వహిస్తూ, అటు మా దిగ రిజర్వేషన్ పోరాట సమితి వర్గీకరణ కోసం, ఇటు ఎస్సీ, ఎస్టీ, బిసిలు కులాలకతీతంగా వికలాంగుల సమైక్య సంఘాలకు ప్రాతినిధ్యం వహి స్తూ, వర్గీకరణ ఉద్యమం ఆరంభం నుంచి ఇప్పటి వర కు కూడా ఎమ్మా ర్పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నతోనే ఉంటూ, ఎస్సీ వర్గీకరణ కోసం ఎనలేని కృషి చేసిన వికలాంగుడైన ఓ యువకుడు కూడేరు మండ లంలో పుట్టి, పెరగడం యావత్తు మండల ప్రజల అదృష్టమని చెప్పవ చ్చు ను. ఆ యువనేత విలాంగుడైన ముద్దలాపురం గ్రామానికి చెం దిన ఒడ్డు పల్లి పెద్దన్న.. 1995లో ఎమ్మా ర్పిఎస్‌లో గ్రామ కమిటీ అధ్యక్షు లుగా పెద్దన ్న ఎంపికై, మందకృష్ణ రూపొం దించిన కార్యచరణలో భాగంగా తూచా తప్పకుండా కూడేరు మండలం నుంచి ప్రతి ఉద్యమంలోనూ చురుగ్గా పాల్గొం టూ వర్గీకరణ ఉద్యమం కోసం పోరాట పటిమంగా కృషి చేశాడు. ఒడ్డుపల్లి పెద్దన్న చురకతనాన్ని ఉద్యమాల నేపథ్యాన్ని గుర్తించి అధఇష్టానం నాయక త్వం క్రమ క్రమేణా మండల స్థాయి, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి సంబంధజంచిన బాధ్యతలు కేటాయించారు. 2007లో వికలాంగుల హక్కుల కోసం పోరాట సమితి స్థాపించిన కృష్ణ మాదిగ అందులో భాగంగానే ఆ సంఘ మునకు జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగిందని, అప్పటి నుంచి క్రమశిక్షణతో మందకృష్ణ ఇచ్చిన కార్యాచరణ తూచా తప్పకుండా పాటిస్తూ వికలాంగుల ఆత్మగౌరవం కోసం, వికలాంగుల పెన్షన్ కోసం, వికలాంగుల ఇంటి స్థలాల కోసం, ఇలా సమస్యలపై ఎన్నో పోరాటాల్లో పాల్గొని ఎన్నో ఉద్యమాలు చేసి పెన్షన్లు పెంపు వికలాంగుల ఆత్మగౌరవం మ్యారేజ్ ఇన్సెం టివ్ పెంపు వీటితోపాటు వికలాంగుల డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వాలపై పోరాటాలు చేయడం అలవాటుగా చేసుకొని, ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ విడిపోయే ముందు ఎంతో మందకృష్ణని వీడిపోయిన వికలాంగుడైన ఒడ్డుపల్లి పెద్దన్న మాత్రం మంద కృష్ణతో ఉంటూ వచ్చాడన్నారు. వికలాంగుల పెన్షన్ 6వేలు పెంపు మా దిగల, మాదిగ కులాలకు వర్గీకరణ కృష్ణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరగడం అందులో తాను పని చేయడం చాలా సంతోషంగా ఉంటుందన్నారు పెద్దన్న. భవిష్యత్తులో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ ఏ నిర్ణయం తీసుకుని కార్యచరణ ప్రకటించిన వాటికి కట్టుబడి పని చేస్తానన్నారు.

ఉద్యమాలు చేస్తున్న సమయంలో వికలాం గుడిగా ఎన్నో బాధలు ఎన్నో కష్టాలు, ఇబ్బం దులు ఎన్నో అవమా నాలు అనుభవించానని, ఏనాడు కూడా ఏ ఒక్కరితో ఈ బాధలు పంచుకో లేదన్నారు. వికలాంగుల పెన్షన్‌పెంపు మాదిగ, మాదిగ కులాల వర్గీకరణ జరగడం చాలా సంతోషాన్నిచ్చారు అంటున్నారు. ఎమ్మార్పిఎస్, వికలాంగుల సంఘం యువ నేత మన ఒడ్డుపల్లి పెద్దన్న.

## బిసి గురుకులాల్లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసింది

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరానికి మహాత్మాజ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాలల్లో సెక్రెటరీ ఆదేశాల ప్రకారం జులై 31 తేదికి అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందని అనంతపురం జిల్లా బిసి గురుకుల పాఠశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్ పిఎంకె సంగీత కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశం కొరకు ఎంజెపిబిసిసెట్-5 ప్రవేశ పరీక్ష నిర్వహించి అందులో మెరిట్‌లిస్ట్ ప్రకారం సీట్లను భర్తీ చేశామన్నారు. ఇందులో మిగిలిన సీట్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చిన గ్రీవెన్స్‌ను పరిశీలించి మెరిట్ ప్రకారం రిజర్వేషన్ పద్ధతిని అనుసరించి అడ్మిషన్లను కేటాయించామన్నారు. అలాగే 6 వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగలిన సీట్లను బ్యాక్‌లాగ్ ప్రవేశ పరీక్ష ద్వారా 1:2 ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించి, మెరిట్ జాబితా ప్రకారం అడ్మిషన్లను భర్తీచ ఏశామన్నారు.

## సీఎం సిద్ధరామయ్య పరంగా బళ్లారిలో శోషిత సముదాయాల భారీ ప్రతిఘటన
### - పాలకపక్షాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ-జేడీఎస్ కుట్ర ఫలించదు - నారా భరత్‌రెడ్డి

బళ్లారి, ఆగస్టు05, ప్రభాతవార్త; సీఎం సిద్ధరామయ్యను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు బీజేపీ, జేడీఎస్ పార్టీలు చేపట్టిన మైసూరు పాదయాత్రకు వ్యతిరేకంగా నగరంలో శోషిత సముదాయాలకు చెందిన వేలాది మంది రాజకీయ పార్టీలు, సంఘసంస్థలకు చెందిన ప్రజలు మూకుమ్మడిగా భారీ ప్రతిఘటన చేపట్టారు. ఈ ప్రతిఘటనలో పాల్గొని స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తన మద్దతు వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ఎటువంటి మచ్చ లేకుండా ఉత్తమ పాలన అందిస్తున్నారని, జనప్రియ నాయకుడిగా, ప్రజాదరణ పొందిన సీఎంగా ప్రజలు ఆదరిస్తుండడాన్ని సహించలేని బీజేపీ-జేడీఎస్ నాయకులు సిద్ధరామయ్యను తేజోవధ చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని, సిద్ధరామయ్యను వారు ఏమీ చేసుకోలేరని, ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి సవాల్ విసిరారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా)చే ఇళ్ల స్థలాల కేటాయింపులో జరిగిన అక్రమాలను సిద్ధరామయ్యకు సంబంధం ఉందంటూ ప్రజల్లో అపప్రచారం చేస్తున్నారని, రాష్ట్ర గవర్నర్ చేత సిద్ధరామయ్యకు సదరు కేసులో షోకాజు నోటీసు జారీ చేశారని, గవర్నర్ అధికారాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా దుర్వినియోగం చేస్తూ సీఎం సిద్ధరామ య్యకు నోటీసు జారీ చేసేలా కుట్ర చేసిందని విమర్శించారు. పాలకపక్షాన్ని అస్థిరత పరిచేందుకు బీజేపీ-జేడీఎస్ చేస్తున్న ఇటువంటి పాదయాత్రలు, పోరాటాలు ఫలించవని, మెజార్టీ లేకపోయినా బలవంతంగా తాము ప్రభుత్వం ఏర్పాటుకు చర్య తీసుకునేలా రాష్ట్ర గవర్నర్ కార్యాలయాన్ని, ఆయన అధికారాన్ని బీజేపీ వారు దుర్వినియోగం చేసుకుంటున్నారని ఆరోపించారు. సీఎం సతీమణికి పుట్టింటి వారు ఇచ్చిన భూమిని ముడా సంస్థ స్వాధీనం చేసుకుందని, 2022లో సదరు స్థలాన్ని బీజేపీ ప్రభుత్వ హయాంలోనే ఆమె తిరిగి పొందారని, ఇందులో సిద్ధరామయ్య పాత్ర ఏమీ లేదన్నారు. దీంతో సిద్ధరామయ్యకు ఎటువంటి సంబంధంలేదని భరత్‌రెడ్డి చెప్పారు.





డి.సి. కార్యాలయంలో సీఎం సిద్ధరామయ్య పరంగా శోషిత సముదాయాల మహాసమాఖ్య కార్యకర్తల ప్రతిఘటనలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నారా భరత్‌రెడ్డి, జె.ఎన్.గణేష్, ఎంపీ తుకారామ్‌లు

కరవు, అతివృష్టి, ధరల పెంపుతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బీజేపీ ప్రతిపక్ష స్థానంలో ఉంటూ విధానసభలో ఈ అంశాలపై చర్చించి రాష్ట్రం అభివృద్ధికి సహకరించాల్సింది పోయి ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు దొడ్డిదారిన కుట్రలు చేస్తూ ప్రజా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని భరత్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక గాంధీభవన్ నుంచి ర్యాలీ ప్రదర్శన ప్రారంభం కాగా, ఈ ప్రదర్శనలో సిద్ధరామయ్య అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, శోషితవర్గాల సముదాయాల కార్యకర్తలు, నాయకులు జిల్లాధికారి కార్యాలయం వరకు పాదయాత్ర జరిపి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంలో బళ్లారి ఎంపీ ఈ.తుకారామ్, కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్, లిడ్కర్ అధ్యక్షుడు ముండ్రగి నాగరాజ్, మేయర్ ముల్లంగి నందీష్, ఉప మేయర్ డి.సుకుం, బుడా అధ్యక్షుడు ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు ఎ.మానయ్య, హుమయూన్‌ఖాన్, నగరపాలికె సభ్యులు పి.గాదెప్ప, పేరం విక్కీ, ప్రభంజన్‌కుమార్, వి.శ్రీనివాస్ మించు, మాజీ మేయర్ రాజేశ్వరి తదితర వందలాది మంది పార్టీ కార్యకర్తలు, వివిధ సముదాయాలకు చెందిన పదాధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నియంత్రణకు అధికారులు ప్రజల్లో జాగృతి కల్పించాలి
### - స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి, జిల్లా పిల్లల రక్షణవిభాగం ప్రగతి పరిశీలన సభలో డి.సి. ప్రశాంత్‌కుమార్ మిశ్రా





జిల్లా స్థాయి సమన్వయసమితి ప్రగతి పరిశీలన సభలో ప్రసంగిస్తున్న జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

బళ్లారి, ఆగస్టు05, ప్రభాతవార్త; బాల్యవివాహాల నియంత్రణ, కుటుంబాలపై జరుగుతున్న దౌర్జన్యం, వరకట్న నిషేధం, మహిళా అభివృద్ధి యోజనల గురించి అవగాహన కల్పించడంతోపాటు బాల్యవివాహ కేసులు హెచ్చుగా కనిపించే చోట్ల ఆ సముదాయాల ప్రజలకు హెచ్చు స్థాయిలో జాగృతి కల్పించాల్సిన ఆవశ్యకత ఉన్నదని జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. జిల్లా పాలనాభవనంలో సోమవారంనాడు సంబంధితశాఖల వివిధ యోజనల అమలుపై జిల్లాస్థాయి సమన్వయసభ, ప్రగతి పరిశీలన సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు.

జిల్లాలో బాల్యవివాహ కేసులు సమాచారం తెలిసిన వెంటనే అధికారులు పోలీసుల సహకారం పొంది బాల్యవివాహాలను తక్షణం అడ్డుకోవాలని, అటువంటి వివాహాలు చేసే వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, దానికి ముందుగా పిల్లల తల్లిదండ్రులకు సమాలోచనలు జరపాలని, అవసరమైతే ఇందుకు వివిధశాఖల సమకారం తీసుకోవాలని జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా చెప్పారు. ఆయా స్కూళ్లు, కాలేజీల్లో ఫోక్సో చట్టం గురించి పిల్లలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్, న్యాయాలయాలతో పాటు వివిధశాఖలకు వారానికి ఒకసారి విద్యార్థుల్ని తీసుకెళ్లి చట్టం, న్యాయ వ్యవస్థ గురించి సంబంధిత అధికారుల నుంచి వివరించి చెప్పేలా చూడాలన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి ప్రభుత్వ బాల మందిరాల్లో వారికి ఉత్తమ విద్యాభ్యాసం కల్పించే దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పాఠశాలకు వేళ పట్టికను అనుసరించి పోలీసు సిబ్బంది బీట్ జరపాలని, పాఠశాల ఆవరణలో మద్యపానం, ఇతర అక్రమ కార్యకలాపాలు జరగకుండా నియంత్రించాలని సభలో పాల్గొన్న జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు సభకు తెలిపారు. ఫోక్సో చట్టం కింద జిల్లాలో ఏప్రిల్ 2024 నుంచి జూన్ 2024 వరకు 13 కేసులు నమోదైనట్లు, ఈ కేసుల విచారణ ట్రయల్ దశలో ఉన్నట్లు, ఇదే వ్యవధిలో 55 బాల్యవివాహాల కేసుల్లో 53 బాల్య వివాహాలను రద్దు చేసినట్లు, రెండు కేసులు మాత్రం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ డీడీ విజయ్‌కుమార్ సభకు తెలిపారు. సభలో జిల్లా న్యాయసేవల ప్రాధికారం సభ్యత్వ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి రాజేష్ హొసమనె, జిల్లా పిల్లల రక్షణ విభాగం అధికారి ఎ.కె.జలాలప్ప, జిల్లాస్థాయి వివిధశాఖల అధికారులు, వివిధ ఎన్‌జీవో సంస్థల పదాధికారులు పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలో ఉన్నటువంటి వికాస్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త



డిఆర్ఓకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

జిల్లాలోనే మహిళ సిబ్బంది లేకుండా కో ఎడ్యుకేషన్ కళాశాల నడుపుతున్న వికాస్ జూనియర్ కళాశాలపై చర్యలు తీఉకోవాలని పిఎస్ఎఫ్ఐఆర్ ఎస్‌వైఎఫ్ నాయకులు, వామపక్ష విద్యార్థి ఆధ్వర్యంలో అనంతపురం లోని కలెక్టరేట్‌లో డిఆర్ఓకి వినతి పత్రం అందజేశారు. వికాస్ జూనియర్ కళాశాలలో ఎంపిసి సెకండ్ ఇయర్ చదువుతున్నటువంటి రామ్‌చరణ్ అనే విద్యార్థిని కె.సుబ్ర హ్మణ్యం వైస్ ప్రిన్సిపాల్ తీవ్రంగా కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా పిఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతిభా భారతి, ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమేష్, నాయకులు మాట్లాడుతూ.. గతంలో కూడా ఆర్జెడిని కూడా వికాస్ కళాశాల యాజ మాన్యం దుర్భాషలాడినటువంటి సందర్భంలో కూడా మేము కంప్లైంట్ ఇచ్చినప్పటి వరకు దానిమీద చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం కావడం జరిగిందన్నారు. కావున వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, వామపక్ష విద్యార్థి నాయకులు గణేష్ మోనా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కోర్టుకు ప్రత్యేక పిపిని నియమించాలి



అధికారులతో మాట్లాడుతున్న సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టుకు ప్రత్యేక పబ్లిక్ ప్రా సిక్యూటర్‌ను నియమించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రా ష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరా రు. సోమవారం ఆయన కలెక్టరే ట్‌లోని రెవెన్యూ భవన్‌లో జరిగి న ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో డిఆర్ఓకు వినతి పత్రా న్ని అందజేశారు. ఈ సంద ర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కేసుల కోర్టుకు ప్రత్యేకంగా ఒక పిపి లేకపోవడంతో కేసుల పరిష్కారంలో జాప్యం జరుగుతు ందన్నారు. ప్రస్తుతం ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇతర కోర్టులకు కూడా బాధ్య తలు వహించడంతో వారంలో ఒకటి రెండు రోజులు ఆ కోర్టుకు వెళ్లాల్సి వస్తుంద న్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణలో జాప్యం జరిగితే సాక్షాలు వీగిపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, కొల్లప్ప, ధనుంజయ, గోపాల్‌నాయక్, మర్రిస్వామి, నరసింహులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం

పామిడి, ఆగస్టు 05 ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాల పోస్టర్లను ప్రదర్శిస్తూ ప్రాముఖ్యతను వివరిస్తున్న దృశ్యం

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరమని అంగన్‌వాడి కార్యకర్త జే.ఎల్. నారాయ ణమ్మ, ఏఎన్ఎం ఉమాదేవి పేర్కొన్నారు. స్థానిక ధుర్భమ్మవీధి అంగన్‌వాడి కేంద్రం-2 నందు సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అమూల్యమైన తల్లిపాల సంస్కృతి పునరుద్దరణకు తల్లులను ప్రోత్సహించి వారికి సహకారాన్ని అందిస్తూ తల్లీబిడ్డలను రక్షించుకోవటానికి ప్రతిఏటా తల్లిపాల వారోత్సవాలను చేపట్టడం జరుగుతుందన్నారు. పిల్లల మరణానికి ప్రధాన కారణమైన పౌష్టికాహార లోపం నివారణకు, పిల్లల సమగ్ర ఆరోగ్యాభివృద్ధికి ప్రతి బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలను పట్టించాలని సూచించారు. బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవంటూ తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. అంతకుముందు తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో సచివాలయ హెల్త్ అసిస్టెంట్స్ రవికుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు వసంతకుమారి, పద్మావతి, చంద్రవేణి, మాబున్నీ, ఆయా లక్ష్మిదేవి, బాలింతలు, గర్భినీలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దారుకు శుభాకాంక్షలు తెలిపిన దాల్ వీరనారాయణ

శింగనమల, ఆగస్టు 5 ప్రభాతవార్త



తహాశీల్దారు బ్రహ్మయ్యకు పూల బొకేను అందిస్తున్న దృశ్యం

శింగనమల మండల తహాశీల్దారుగా సోమవారం బాధ్య తలు స్వీకరించిన తహాశీల్దారు బ్రహ్మయ్యను శింగనమల నియో జకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు దాల్ వీరనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## తహాశీల్దారును కలిసిన పలువురు టీడీపీ నేతలు



తహాశీల్దారుకి పూల బొకేను అందిస్తున్న గుత్తా ఆదినారాయణ

శింగనమల, ఆగస్టు 5 ప్రభాతవార్త

శింగనమల మండల తహాశీల్దా రుగా సోమవారం బాధ్యతలు స్వీక రించిన సాకే బ్రహ్మయ్యను తహా శీల్దారు కార్యాలయంలో పలువురు టీడీపీ నేతలు కలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినా రాయణ, పెరవలి చిదానందనాయుడు, మాసుల్ చంద్రమోహన్, గుర్రం లక్ష్మినారా యణ, ఎన్.శంకర్‌నారాయణ, రమేష్, మారుతి, పుల్లయ్య, బెస్త శంకర్, నాయక్, రంగారెడ్డి, కాయల రమణయాదవ్, అట్టే శ్రీనివా సులు, వీరనా రాయణ, ఫక్రుద్దీన్, బాలరాజు, చెన్నయ్య, శ్రీనివాసులు, ముంతా వెంకటేష్, జడేజా, అట్టే రామాంజి నేయులు తదితరులు ఉన్నారు.

## 117 జీవో నెంబర్ రద్దు చేసేంత వరకు ఉపాధ్యాయ పని సర్దుబాటు ఆపు చేయాలి



మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

జీఓ 117 ఆధారంగా పని సర్దుబా టు చేయడంతో ఉపా ధ్యాయులు తీవ్రంగా నష్టపోతు న్నారని వెంటనే పని సర్దు బాటు నిలిపివేసి, నెలవారి పదోన్నతులు కల్పించాలని ఎపి టిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ కోరారు. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్య త్వ నమోదు కార్యక్రమం లోపాల్గొని వారు మాట్లాడుతూ.. విద్యా రంగానికి నష్టం కలిగి ంచే జీవో 117ను వెంటనే రద్దు చేయాలన్నారు. పది మందిలోపు విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని విద్యాశాఖ అధి.కారులు వెబ్‌ఎక్స్ సమావేశంలో చెబుతున్నారన్నారు. దీంతో పేద విద్యా ర్థులు విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి టిఎఫ్ నాయకులు ఓబులేసు, ఆంజినేయులు, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నిర్మించండి



సబ్ రిజిస్ట్రార్ యూనస్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో దశాబ్దా లుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాల యం అద్దె భవనంలో కొనసా గుతోందని, అయితే రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు సరైన వస తులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్ తెలిపారు. ఆయన సో మవారం శింగనమల సబ్ రిజిస్ట్రార్ యూనస్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యానికి ప్రభుత్వం స్థలం కేటాయించిందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను దృష్టిలో ఉంచుకుని నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గంట శివ, ఎన్.రాముడు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సాకే బ్రహ్మయ్య

శింగనమల, ఆగస్టు 5 ప్రభాతవార్త



సాకే బ్రహ్మయ్య

మండల తహాశీల్దారుగా సోమవారం సాకే బ్రహ్మయ్య తహాశీల్దారు బాధ్యతలు స్వీకరించారు. ఎన్ని కల ముందు ఆయన రాయదుర్గం నియోజ కవర్గ పరిధిలోని గుమ్మఘట్ట మండల తహాశీల్దారుగా విధు లు నిర్వర్తించి బదిలీపై కలెక్టర్ ఆదేశాల మేరకు సింగ నమల తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ప్రజాభ్యున్నతికి పాటుపడాలి
### - తహాశీల్దార్ శ్రీధరమూర్తిని సన్మానించిన ఎంపీపీ భోగాతి



తహాశీల్దార్ శ్రీధరమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం.

పామిడి, ఆగస్టు 05 ప్రభాతవార్త

ప్రజల సమస్యలపై స్పందిం చి సత్వర పరిష్కారానికి కృషి చేస్తూనే ప్రజాభ్యున్నతికి పాటు పడాలని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి తహాశీల్దార్ శ్రీధరమూర్తిని కోరారు. తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీధరమూర్తిని సోమవారం కలిసిన ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఇప్పటి వరకూ ప్రభుత్వ చౌకాదాన్యపు డిపోల డీలర్లుగా ఉన్నటువంటి వైసీపీ శ్రేణులతో కలిసి తహాశీల్దార్ శ్రీధరమూర్తిని ఘనంగా సన్మానించారు. వైసీపీ నాయకులు బైపిరెడ్డి, ఎద్దులపల్లి వెంకట్రామిరెడ్డి (దేవుడు), మధన్‌మోహన్‌రెడ్డి, సునీల్, రంగారెడ్డి, తులసీ, నీలూరు వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యాశాఖ అధికారులతో ఆర్జెడి సమీక్ష

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఈ నెల 6న నగర శివారు పంగల్ రోడ్డులో ఉన్న ఆర్డిటి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ పాఠశాలలోని సమావేశ: హాలులో మధ్యాహ్నం రెండు గంటలకు జిల్లాలోని డివైఈఓలు, ఎంఈఓ-1, 2లతో కడప ఆర్జెడి శామ్యూల్ సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు డిఈఓ బి.వరలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎవవరికి మినహాయింపు లేదన్నారు. కావున ప్రతి డివైఈఓ ఎంఈఓ-1, 2లు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు.

**NOTICE**

Notice is hereby given that on behalf of my client M/s Myfra India Private Limited and M/s Myfra Agro Farms Private Limited intends to purchase the property an extent of 2 Acres out of total extent 10.19 Acres and also intends to enter into a Joint Venture with the land owner for development of farm land units for an extent of 3 Acres out of total extent 10.19 in Sy. No:270 with Khata No.631 at Cheruvumundarapalli Village, Revenue village of Somaghatta Polam & Panchayat, Chilamathur Mandal, R. D. Of Hindupur earlier and presently R. D. of Sri Sathya Sai District, Hindupur Sub-Division.

The balance land extent of 5.19 Acres out of total extent 10.19 Acres in Sy. No: 270 with Khata No.631 at Cheruvumundarapalli Village, Revenue village of Somaghatta Polam & Panchayat, Chilamathur Mandal, R. D. Of Hindupur earlier and presently R. D. of Sri Sathya Sai District, Hindupur Sub-Division will be at the possession of the land owner. East: Land Belonging to S. Ajeem L, West: Somaghatta to Gulur Road, North: Land Belonging to Sreeramappa in same Sy. No., South: Land Belonging to Bank A Venkatramanappa

All or any persons including any banks, financial institutions or any other party or person, having any valid and legal claim, right, title, demand or interest by virtue of any sale, gift, lease, tenancy, license, exchange, partition, mortgage, charge, lien, inheritance, succession, trust, maintenance, possession, easement, agreement, lis-pendens, stay order, attachment, decree, specific performance or otherwise or any other right of whatsoever nature are required/ called upon to convey their objection/s in writing at the address mentioned below, within (10) Ten days from issuance of this notice, along with all supporting documents relating to such claim, failing which it shall be presumed that there is /are no claim/s and such claim/s if any, shall be considered to be waived and abandoned in respect of the 'Scheduled Property'.

Sd/- **D Nagaraju**, B.A.B.L
Advocate
D.No.1 -242-1, Madakasira Road, Penukonda -515110, Anantapura [Dst] A.P, Mob: **9490767636**

04ATP05_04ATP05.qxd 05-08-2024 PM 10:31 Page 1



# శ్రావణ మొదటి సోమవారం పూజలో ఎమ్మెల్యే కాలవ

## అన్న వితరణ చేసిన వేలూరి మరియప్ప

కణేకల్లు, ఆగస్టు 05 ప్రభాతవార్త:

కణేకల్లు మండల కేంద్రంలో వెలసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా వేలూరి మరియప్ప ఫ్యామిలీ ఆధ్వర్యంలో శ్రీ చిక్కనేశ్వర స్వామికి గంగపూజ, ఆకుపూజ, రుద్రాభిషేకం, పుష్పాభిషేకం తదితర పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అక్కడే భోజ నం చేశారు. ముందుగా మండల కేంద్రంలోని చెరువుకట్ట వద్ద గంగలాపురం-కణేకల్లు బ్రిడ్జిని రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి కూలీపోవడం జరిగి దంని, కానీ ప్రజా ప్రతినిధులు పట్టించు కోకపోవడంతో గంగలాపురం గ్రామ స్థులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యా రన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత గంగలాపురం బ్రిడ్జిని మరమ్మ తులు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే సహకరించడంతో గంగలాపురం రైతులు, వాహనదారులు, ప్రజలు ఎమ్మె ల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదే పా మండల కన్వీనర్ లాలెప్ప, ఆనంద, టౌన్ కన్వీనర్ రమేష్, మరియప్ప, మండల సమైఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



గంగలాపురం బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ

# ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డితో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో హెడ్‌సెట్ సిఇఒ అరుణకుమారి, డిపిఒ ప్రభాకర్‌రావు, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ ప్రజల నుండి 416 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. శాఖల వారిగా వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఏ స్థాయిలో పరిష్కరించాల్సి న సమస్యలను ఆ స్థాయిలోనే పరిష్కరించాలని జిల్లా కేంద్రం వరకు అర్జీదారులు రావాల్సి న అవసరం లేకుండా అధికారులు అర్జీలను పరిష్కరించాలన్నారు. ఐఎస్‌ఒ 2015ను ప్రభుత్వ కార్యాలయాలు సాధించేలా, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని రకాల ప్రమాణాలు వుండేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని కావునా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ఒక చిన్నారికి చెవి వినికిడి యంత్రాన్ని డిఆర్‌ఒ పంపిణీ చేశారు. వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీకి చెందిన మహమ్మద్‌సుబాని కుమార్తె మహమ్మద్‌అలీమా అనే 7 సంవత్సరాల బాలికకు 6 వేల రూపాయల విలువ చేసే వినికిడి యంత్రాన్ని డిఆర్‌ఒ అందచేశారు. ఈ కార్యక్రమ ంలో డిపిఇ ప్రభాకర్‌రావు, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ ఓబుల్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఈబి.దేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ ఎహసాన్‌బాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజరావు, కలెక్టరేట్ ఏఒ జి.మా రుతి, సిపిఒ అశోక్‌కు మార్, డ్వామా పిడి వేణుగో పాల్‌రె డ్డి, వికలాంగుల సంక్షే మశాఖ ఏడి రసూల్, మెప్మా పిడి విజయ లక్ష్మి, పశుసం వర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, హార్టికల్చర్ డిడి ఫిరోజ్‌ఖాన్, మైన్స్ డిడి నాగయ్య, ఏపిఎం ఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిఒ శోభారాణి, చేనేత జౌళిశాఖ ఏపి అప్పాజీ, మార్కెటింగ్ ఏడి చౌదరి, డిటిడబ్ల్యుఒ రామాంజినేయులు, డిసిఒ కరుణకుమారి, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, డిపిఎం ఆనంద్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్‌చంద్ర, డిఆర్‌డిఎ ఏపిడి ఈశ్వరయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ

# టీచర్ల సర్దుబాటుకు ముందే జిఓ 117ను రద్దుచేయాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వవిద్యా శాఖ ప్రస్తుతం ఉపాధ్యాయుల వివరాలను ఫేషియల్ రికగ్నిషన్ యాప్‌లో టిచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో పొందుపరచాలని, అలా చేయడం ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్ కోసమే అని అందరూ భావిస్తున్న సందర్భంగా రాస్రట మానవ వనరుల శాఖామంత్రి నారాలోకేష్, ఉపాధ్యాయ సంఘాలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి చరి ్చంచాలని ఆప్టా సంఘం జిల్లా అధ్యక్షులు సి.గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వెంకటరత్నం సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక నారా లోకేష్‌బాబు మానవ వనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న శుభ సందర్భంగా వారు పాదయాత్రలో జీఓ నెంబర్ 117ని రద్దు చేస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేసుకుంటారని అందరూ ఉపాధ్యాయులు భావిస్తున్నారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు చేపడుతున్న చర్యలను బట్టి జీవో నెంబర్ 117ని రద్దు చేయకుండానే ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్ 117 జీవో ప్రాప్తికి జరుపుతుండడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. ఇప్పటికే జీఓ నెంబర్ 117 వలన ప్రాథమిక పాఠశాలలు చాలా వరకు మూత దశకు చేరుకున్నాయన్నారు. ఇలాగే కొనసా గితే త్వరలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు కూడా మూత దశకు చేరుకోవడం పెద్దగా ఆశ్చర్యపరిచే విషయం కాదన్నారు.

కావున మంత్రి ఉపాధ్యాయ సంఘాలతో ప్రత్యక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చించి ముందుకెళ్లాలని కోరారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన కాలంలో పాఠశాలల్లో శాస్త్రీయ పద్దతిలో నిర్దేశించిన ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తిని జిఓ నెంబర్ 117 ద్వారా అశాస్త్రీయ పద్దతుల్లో మార్చడం ద్వారా ఉపాధ్యాయులు సర్ప్ల స్‌గా కనిపిస్తున్నారన్నారు. కావున ముందు అశాస్త్రీయమైన ప్రభుత్వ ఉత్తర్వు లను రద్దు చేసి తరువాత సంఘాలు, విద్యావేత్తలతో చర్చించిన తర్వాత ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ వర్గీకరణపై మాయావతికి బుద్ధి రావాలి

## - ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సుప్రీం కోర్టు సమర్తిస్తూ వెల్లడించిన తరీఉ్పను బిఎస్పీ అధ్యక్షురాలు మాయావతి తప్పు పట్టడాన్ని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఇఎఫ్) తీవ్రంగా ఖండిస్తోంది. సోమవారం నగరంలోని ఎంఈఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగితే ఎస్సీ జాబితాలోని అన్ని ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన సమాన వాటా దక్కుతుందనే సామాజిక న్యాయ సూత్రాన్ని మాయావతి విస్మరిస్తున్నారన్నారు. భారత రాజ్యాంగంలోని 341వ ఆర్టికల్ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అడ్డంకిగా లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని, తీర్పు కాపీని చదివి మాయావతి అర్థం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. దేశంలో దళితులకు పెద్ద దిక్కుగా ఉండాల్సి న మాయావతి సాటి దళితుల నోట్లో మట్టి కొట్టేలా మాట్లాడడం దురదృష్టకరమన్నారు. బిఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షురాలు కాన్షీరాం ఆశయాలను మాయావతి ఎప్పుడో గంగలో కలిపేసిందన్నారు. మాయావతి విపరీత ధోర ణుల వల్లనే దేశంలో బిఎస్‌పి దళితుల మనసుల్లోంచి క్రమేనా తుడిచిపె ట్టుపోతోందన్నారు. అసమాన తలను తొలగించడానికి మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఉద్యమాలు నడిపిన ఫలితంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎస్సీ వర్గీక రణకు అనుకూలమైన తీ ర్పు రావడం జరిగిందన్నారు. దేశంలోని అనేక రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు మద్ద తునిస్తున్న తరుణంలో మాయా వతి, చిరాకు పాశ్వాన్‌లు బుద్దిహీనులుగా మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మనెన్నాల పాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు నాగేంద్ర, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షుడు రొక్కరూకల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ప్రసాద్, అనంతపురం నగర ప్రధాన కార్యదర్శి కొడవండ నారాయణస్వామి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

# ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రను కలిసిన జనసేన నేతలు

శింగనమల,

ఆగస్టు 5 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గ శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబును సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ తోటా ఓబులేసు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అంది ంచి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు పూల బొకేను అందిస్తున్న దృశ్యం

# బుక్కరాయసముద్రం మండల తాసిల్దార్‌గా పుణ్యవతి

బుక్కరాయసముద్రం ఆగస్టు 5 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల తాసిల్దార్‌గా పుణ్యవతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. సాదారణ ఎన్నికల సందర్భంగ ఇక్కడ విధులు నిర్వహి స్తున్న హనుమంతు నాయక్ వారి సొంత జిల్లాకు వెళ్లిపోవడంతో తాసి ల్దార్‌గా పుణ్యవతి ఇక్కడ బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ పౌరసరఫ రాలశాఖలో విదులు నిర్వహించారు. వాటి అనుభవాలు ఉన్నాయి కాబట్టి మండల ప్రజలను సులువుగా అర్థంచేసుకుంటారు.ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారం కొరకు కృషిచేస్తామన్నారు.అన్ని రాజకీయ పార్టీలు సహాయ సహకారాలు అందించాలన్నారు.



తాసిల్దార్ పుణ్యవతి

# మీతో పాటు నేను కూడా రాత్రి వరకు ఉంటున్నాను కదా

## వార్త కథనంపై సిబ్బందితో సమావేశం నిర్వహించిన డీఈవో

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

.ఇటీవల వార్త దినపత్రికలో గాడితప్పిన జిల్లా విద్యాశాఖ అధికారిణి...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఈ కథనంలోని అంశాలపై డీఈవో బి.వరలక్ష్మి సోమవారం సాయంత్రం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వార్త కథనం క్లిప్పింగ్ పట్టుకొని అందులోని అంశాల గురించి సిబ్బందిని అడిగారు. తన పనులు మాత్రమే తనకు చెప్పాలని చెప్పిన ఆ మహిళా ఉద్యోగి ఎవరు అని డీఈవో అడగగా ఎవరు స్పందించలేదు. ఇక మీ పనులను మీరు త్వరగా చేసుకొని త్వరగా ఇంటికి వెళ్ళిపోండి, పని ఉన్నప్పుడు మీతో పాటు నేను కూడా రాత్రి వరకు ఉంటున్నాను కదా అని చెప్పడం జరిగింది. ఆ తర్వాత యండిఎం, ఇతర బిల్లులు సకాలంలో పెట్టాలని సూచించారు. దీనిని బట్టి చూస్తే డీఈవో ఉద్యోగులతో రాత్రి వరకు పనులు చేయిస్తున్నారని స్పష్టంగా అర్థం అవుతోంది.

# తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం,

ఆగస్టు 5 ప్రభాతవార్త

బిడ్డకు తల్లిపాలు శ్రీరామరక్ష అని ఎంపీపీ దాసరి సునీత అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాల యంలో ప్రపంచ తల్లిపాలు వారోత్స వాల పై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అథితులుగ ఎంపీపీ సునీత పాల్గొన్నారు. ఈ సంద ర్భంగ వారు మాట్లడుతూ ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు.దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోదక శక్తి పెరిగి ఎటువంటి అంటు వ్యాధులు రాకుండ తోడ్పడు తాయి,బిడ్డ అన్నిదశల్లో ఆరో గ్యంగా ఉండడానికి అవకాశం ఉందన్నారు.బిడ్డ మానసికంగా ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తోడ్పతాయన్నారు.తల్లి పాలకు మించిన శక్తి ఆహారం ఎందూలోను ఉండదన్నారు.6 నెలలవరకు తల్లి పాలే తాపించాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, సిడిపిఓ ఉమా శంకరమ్మ,ఈఓఆర్‌డి దామోదరమ్మ,ఏవో ప్రీవాణి, అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి,హేమలత,అన్నపూర్ణ,అంగన్వాడి టీచ్చర్లు,గర్భవతులు పాలిచ్చు తల్లులు పాల్గొన్నారు.



మాట్లడుతున్న ఎంపీపీ సునీత

# బోగస్ పెన్షన్లు తొలగించండి..?

బుక్కరాయసముద్రం ఆగస్టు 5 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కేకేఅగ్రహారం గ్రామంలో బోగస్ పెన్షండ్లు అదికంగా ఉన్నాయని సంబందిత అదికారులు గ్రామంలో సమగ్ర విచారణ చేపట్టి బోగస్ పెన్షండ్లు తొలగించి అర్హులైన లబ్దిదారులకు న్యాయంచేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.గ్రామంలో వృద్యాప, వితంతు, వికలాంగులు,ఒంటరి మహిళలు వివిద పెన్షండు తీసుకుంటున్నా వారిలో ఏ కంగ 30 మందిదాక బోగస్ పెన్షండ్లు తీసుకుంటునట్లు సమాచా రం.ఇందులో భర్తలు ఉన్నాకూడ ఒంటరి మహిళ కింద పెన్షండ్లు తీసుకుంటున్నారు.నకిలీ సర్టిఫికెట్లతో వికలాంగులు,వృద్దులు పెన్షండ్లు తీసుకొంటున్నారు.ఈ విషయంలో సంబందిత అదికారులకు విచారణచేసి అర్హులైనవారికి న్యాయంచేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# బదిలీపై వెళ్ళేందుకు డీఈవో ప్రయత్నం?

## మొదటి నుంచి కడప జిల్లాకు వెళ్ళాలనే ఆలోచనతోనే విధులు

## - ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల్లో తీవ్ర చర్చ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిణి బదిలీపై వెళ్ళేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లాలో ప్రచారం జరుగుతోంది. తన సొంత ఊరు అయిన కడప జిల్లా డీఈవోగా బదిలీ చేయాలని కమీషనర్ ఆఫీసులో కూడా లెటర్ ఇచ్చినట్లు ఆ శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు చర్చించుకుంటున్నారు. అనంతపురం డీఈవోగా బి.వరలక్ష్మి ఈ ఏడాది ఫిబ్రవరి పదో తేదీ బాధ్యతలు స్వీకరించారు. ఆమెది సొంత జిల్లా కడప. ఆ అధికారిణి ఇటీవల అన్నమయ్య జిల్లా రాయచోటి డీవైఈవోగా పనిచేస్తూ డీఈవోగా పదోన్నతి పొంది అనంతపురం డీఈవోగా బదిలీపై వచ్చింది. పదోన్నతి పొంది జిల్లాకు వచ్చేటప్పుడు కూడా తన సొంత జిల్లా అయిన కడప డీఈవోగా పోస్టింగ్ కావాలని ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. అయితే ఆ ప్రయత్నాలు విఫలం అయినట్లు తెలిసింది.

ఆ అధికారిణికి గత ప్రభుత్వం అనంతపురం జిల్లా డీఈవోగా పోస్టింగ్ ఇవ్వడంతో అయిష్టంతో బాధ్యతలు స్వీకరించినట్లు ఉద్యో గుల ద్వారా అందిన సమాచారం. అంతే కాకుండా ఆ అధికారిణి జిల్లాకు వచ్చినప్పటీ నుంచి నేటీ వరకు తన సొంత జిల్లాకు బదిలీపై వెళ్ళాలనే ఆలోచనలోనే ఉన్నట్లు తెలిసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తన జిల్లాకు వెళ్ళడానికి ఆ జిల్లాకు చెందిన కొందరు ప్రజా ప్రతినిధుల సహాయ, సహకారాలు కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. అందులో భాగంగా ఆ అధికారిణి తనను కడప జిల్లాకు బదిలీ చేయాలని ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ కార్యా లయంలో లెటర్ కూడా ఇచ్చినట్లు ఆ శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయ సం ఘాల నాయకులు చర్చించుకుంటున్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కడప జిల్లా డీఈవోగా మరొక అధికారికి పోస్టింగ్ ఇస్తున్నారని ఆ అధికారిణి తెలుసుకొని ఆ అధికారితో తాను తన సొంత జిల్లాకు బదిలీపై వెళ్దామ నుకుంటే మీరు అడ్డువస్తున్నారని చెప్పినట్లు సమాచారం. అందుకు ఆ అధికా రి కూడా స్పందించి తనను ప్రభుత్వం ఎక్కడికి బదిలీ చేసినా తాను వెళ్ళడా నికి సిద్దంగా ఉన్నానని, అంతేగాని మీరు నన్ను అనవసరంగా అపార్ధం చేసుకోవద్దని చెప్పినట్లు జిల్లాలో ప్రచారం జరుగుతోంది.

అయితే ఆ అధికారి ణి తనను ప్రభుత్వం కడప జిల్లాకు బదిలీ చేయకపోతే దీర్ఘకాలిక సెలవుపై వెళ్తానని, లేదా స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకుంటానని కూడా తన సన్నిహితులతో చెప్పినట్లు తెలిసింది. అయితే ఏదీ ఏమి అన్నది త్వరలో తెలియనుంది.

**అలాంటిదేమి లేదు : డీఈవో బి.వరలక్ష్మి**

తాను కడప జిల్లాకు బదిలీపై వెళ్ళేందుకు ప్రయ త్నాలు చేస్తున్నట్లు జరుగు తున్న ప్రచారం అంతా అవాస్తవం.



డీఈవో బి.వరలక్ష్మి

# ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే అర్హత ప్రతిపక్షాలకు లేదు

## - చెప్పి హామీలన్నింటినీ నెరవేరుస్తున్నాం - శాంతి భద్రతల కోసం పరితపిస్తున్న ప్రభుత్వం ఎన్డీఏ

## - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే అర్హత ప్రతిపక్షాలకు లేదు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన 50 రోజులు పూర్తయిందని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని కొంత మంది వ్యక్తులు ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే ఎన్డీఏ లక్ష్యం అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని వైకుంఠం ప్రభాకర్‌చౌదరి వ్యక్తిగత కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు వికలాంగులకు పెన్షన్లు పెంచడం జరిగిందని అందులో భాగంగా జులై 1తేది 3వేల పెన్షన్‌ను 4వేలు చేసి అరియర్స్‌తోపాటు 7వేల రూపాయలు వృద్దులకు, వితంతువులకు ఇవ్వడం జరిగిందన్నారు. వికలాంగులకు 3వేలు పెన్షన్ గత ప్రభుత్వంలో ఇస్తే ఆ పెన్షన్ 6వేల రూపాయలకు పెంచి వికలాంగులకు ఇవ్వడం జరిగిందన్నారు. పూర్తి వికలత్వం కలిగిన వారికి 15000 రూపాయలు ఇచ్చిన ఘనత ఎన్డీయే ప్రభుత్వాంది అని అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో నారా చంద్రబాబునాయుడు 16వేల పైచిలుకు డిఎస్సీ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం ఉచితం బస్సు ప్రయాణాన్ని త్వరలో ప్రారంభించినట్లు తెలిపారు. ఉచిత గ్యాస్ పథకాన్ని కూడా త్వరలో అమలు చేస్తారని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి భ్రష్టు పట్టించారని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని అలాంటి వ్యక్తులు మీడియా ముందుకు వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. చెప్పిన ప్ర తి హామీలను త్వరలో నెరవేర్చు తారని అన్నారు. 2014 నుంచి 2019 వరకు తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబునా యుడు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ప్రభు త్వం వచ్చి 50 రోజులకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని ప్రభుత్వానికి కూడా ఆరు నెలలు సమయం ఇవ్వకుండా ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆరో పణలు చేయడం సమంజసం కాదన్నారు. రాబోవు రెండు సంవత్సరాల్లో రాష్ట్రానికి భారీ పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యం అన్నారు. పోలవరం ప్రాజెక్టు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి త్వరగా పూర్తి చేయడానికి చంద్రబాబునాయుడు ప్రణాళి కలు సిద్ధం చేస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరానికి నీరు అందించడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

# కృష్ణా, గోదావరి నదీ జలాల పున: పంపిణీ ద్వారా మన రాష్ట్ర నీటి హక్కులను కాపాడాలి

## - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున

అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కృష్ణా, గోదావరి నదీ జలాల పున: పంపిణీ ద్వారా మన రాష్ట్ర నీటి హక్కులు కాపాడాలని కోరుతూ సోమవారం అనంతపురం కలెక్టరేట్‌కార్యాలయం ముందు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ అధ్యక్షతన ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరై మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 2014, గత ట్రిబ్యూనల్ వారి తుది ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఏ విధమైన అనుమతులు లేకుండా తెలంగాణ ప్రభుత్వ నిర్మిస్తున్న, నిర్మించాలని తలపెట్టిన ప్రాజెక్టులు ముఖ్యంగా పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దిండి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం-ఫేస్2 తదితర ప్రాజెక్టుల నిర్మాణం వలన దిగువ రాష్ట్రమైన మన ఆంధ్రప్రదేశ్‌కు జరిగే నష్టాలను ట్రిబ్యూనల్ దృష్టికి తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు ధిగువన నాగార్జున సాగర్ ఎడమ కాలువ నుంచి తెలంగాణ 99 టియంసీల నీటిని, ఆంధ్రప్రదేవ్ 33 టీఎంసీల నీటిని వినియోగించుకోవాల్సి ఉన్నప్పటికీ మన రాష్ట్రానికి రావాల్సి న 33 టీఎంసీల నీరు రాకపోవడం వలన 3, 4 జోన్లకు ఏ సంవత్సరంలో కూడా నీరు అందని పరిస్థితి ఏర్పడుతుందని దీని వల్ల రైతాంగం నష్టపోతున్నారనే విషయాన్ని నివేదించాలని కోరారు. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు వర్షపు నీటిని నిలువ చేసుకోవడం వలన మన రాష్ట్రానికి సకాలంలో నీరు లభించని పరిస్థితి ఏర్పడి తాగునీటి, సాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్న అంశాన్ని కూడా ట్రిబ్యూనల్‌కు నివేదించాలని విన్నవించారు. గోదావరి నది నీటి పంపిణీ విషయం చర్చించేందుకు ఉభయ రాష్ట్రాల మధ్య ప్రత్యేక ట్రిబ్యూనల్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం పులిచింతల ప్రాజెక్టులో 30.23 టీఎంసీల నీరు నిలువ ఉండేలా నిర్ణయించి అమలు చేయానలి విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏడాది కృష్ణా డెల్టాకు జూన్ నెల మొదటి వారంలో నారుమళ్లు పెంచుకో వడానికి నీటిని విడుదల చేసి డెల్టాలోని కాలువలకు నీరు అందించే విధంగా విధి విధానాలను రూపొందించాలని కోరా రు. డెల్టా ప్రాంతంలోని సుమా రు 70 లక్షోల మ ంది ప్రజల తాగునీటి అవసరాలకు మార్చి నుంచి జూన్ వరకు నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేసే ఏర్పాటు చేయాలని, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులో విద్యు త్ ఉత్పత్తిని, వ్యవసాయ, సాగునీటి అవసరాలను బట్టి అనుసంధానించాలని, ప్రతి సంవత్సరం మార్చి నుంచి జూన్ నెల వరకు విద్యుత్ ఉత్పత్తి నిలుపుదల చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబునా యుడు ప్రత్యేక చొరవ తీసుకొని పై అంశాలను చర్చించేందుకు రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు,సాగునీటి రంగ నిపుణులతో సమావేశం నిర్వహిం చాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి రామకృష్ణారెడ్డికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతిపత్రంని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి పంపించి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్‌కు నివేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రామకృష్ణ, టి.నారాయణస్వామి, కార్యదర్శిలు సనప రామకృష్ణ, చలపతి, రమేష్, నరేష్, నగేష్, గోపాల్, మన్నీల వెంకట రాము డు, ఏఐవైఎఫ్ నాయకులు రాకెట్ల రాము, ధనుంజయ, మహిళ సంఘాల జిల్ల నాయకురాలు పార్వతి, ప్రసాద్, కౌలు రైతు సంఘం నాయకులు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.




నిరసన వ్యక్తం చేస్తున్న చిరుతల మల్లికార్జున, తదితరులు

# హర్ గర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు

అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త బ్యూరో

భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశం ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బాధ్యతలు తీసుకున్నాక ఆగస్టు 15న భారతదేశమంతా కూడా ఒక పండుగలాగా చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం హర్ గర్ తిరంగ అభియాన్ అనే పేరుతో ప్రతి ఇంటి మీద జెండా ఎగురవేయాలని దేశంలో ఉన్న ప్రతి భారతీయునికి దేశ భక్తి పెంపొందించేలా కార్యక్రమాలు తీసుకొందని వాటిలో త్రపతి నియోజకవర్గంలో ఆగస్టు 11, 12, 13వ తేదీల్లో తిరంగ యాత్ర పేరుతో బైక్ర్యాలీలు నిర్వహజంచడం స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేయడం, ఆగస్టు 14న విభజన విభీషక సంస్కరణ దివాస్ పురస్కరించుకొని హబ్ సమావేశాలు నిర్వహించడం అన్ని ఇల్లు వ్యాపార సంస్థలపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ఆగస్టు 15వ తేది ప్రతి ఇంటి మీద కూడా భారతీయ జెండా ఎగురవేయాల ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు భారతీయ భావంతో ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని చేసుకోవాలని వారు జిల్లా ప్రజలను కోరారు. ఈ యొక్క కార్యక్ర మంలో పార్లమెంట్ సంయోజక్ లలిత్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గొంది అశోక్, జిల్లా కార్యదర్శి ఈశ్వర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ క్షులు ఇలి యాజ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రంజిత్‌నాయక్, శివ, ఆశావాది రవికుమార్, చిరంజీవి, తేజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు

# రెడ్డి జాతి కోసం పోరాటాలకు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం సిద్ధం

## - ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

రెడ్డి జాతి అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం అవిశ్రాంత పోరాటాలు చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అనంతపురంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్డి జాతి ఐక్యత కోసం అభివృద్ధి కోసం హక్కుల సాధన కోసం పోరాటాలకు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం సిద్ధమవుతుందని దీని కోసం రాజకీయాలకు అతీతంగా హోదాలకు అతీతంగా ప్రతి రెడ్డి ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘంతో కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం రెడ్లకు ఏమి చేయలేదని నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం రెడ్ల పట్ల సానుకూలంగా వుండి రెడ్డి కార్పోరేషన్‌కు ప్రతి ఏటా రెండు వేల కోట్ల నిధులు కేటాయి ంచాలని, రెడ్డి ఉద్యోగుల పట్ల వివక్ష చూప కుండా వుండాలని, ఒకవేళ ఉద్యోగులు ఏదైనా తప్పు చేసి వుంటే విచారణ చేసి వారిపైన ఎటువ ంటి చర్యలు తీసుకున్నా సమస్య వుండదని అలా కాకుండా ఎటువంటి తప్పు చేయకున్నా కులం ప్రాతిపదికన ఉద్యోగులను ఇబ్బంది పెట్టాలని చూసినా, వారి పట్ల వివక్ష చూపినా పోరాటాలకు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం సిద్ధమవుతుందని ఆయన తెలిపారు.



నరేష్‌కుమార్‌రెడ్డి